ChimataMusic.com
Patha Patala Parnasala

# చిరునవ్వుల తొలకరిలో.. సిరిమల్లెల చినుకులలో

చిత్రం: చాణక్య చంద్రగుప్త (1977)

పాడినవారు: బాలు, సుశీల

సంగీతం: పెండ్యాల నాగేశ్వరరావు

గీత రచయిత: సి. నారాయణ రెడ్డి

---

పల్లవి:

చిరునవ్వుల తొలకరిలో.. సిరిమల్లెల చినుకులలో

చిరునవ్వుల తొలకరిలో.. సిరిమల్లెల చినుకులలో

పలికెనులే హృదయాలే.. పలికెనులే హృదయాలే

పలికెనులే హృదయాలే.. పలికెనులే హృదయాలే..

తొలి వలపుల కలయికలో..

ChimataMusic.com
Patha Patala Parnasala

చిరునవ్వుల తొలకరిలో.. సిరిమల్లెల చినుకులలో

చరణం 1:

వసంతాలు దోసిట దూసి.. విసిరేను నీ ముంగిలిలో

తారలనే దివ్వెలు చేసీ.. వెలిగింతు నీ కన్నులలో

నీవే నా జీవనాడిగా.. నీవే నా జీవనాడిగా..

ఎగసేను గగనాల అంచులలో

ఓఓ.. ఓఓ.. విరియునులే ఆ గగనాలే నీ వెన్నెల కౌగిలిలో..

చిరునవ్వుల తొలకరిలో.. సిరిమల్లెల చినుకులలో

చరణం 2:

ఉరికే సెలయేరులన్నీ.. ఒదిగిపోవు నీ నడకలలో

ఉరిమే మేఘాలన్నీ.. ఉలికిపడును నీ పలుకులలో

నీవే నా పుణ్యమూర్తిగా.. నీవే నా పుణ్యమూర్తిగా..

ధ్యానింతు నా మధుర భావనలో..

ఓ.. ఓ.. ఓఓ.. మెరియునులే ఆ భావనలే ఇరు మేనుల అల్లికలో..

చిరునవ్వుల తొలకరిలో.. సిరిమల్లెల చినుకులలో

ఆఆ.. ఆఆ.. పలికెనులే హృదయాలే.. తొలి వలపుల కలయికలో

చిరునవ్వుల తొలకరిలో.. సిరిమల్లెల చినుకులలో

చిరునవ్వుల తొలకరిలో.. సిరిమల్లెల చినుకులలో

ChimataMusic.com
Patha Patala Parnasala